క్లుప్తంగా

అల్పాహారం అందజేత



అల్పాహారం అందజేస్తున్న కృపాకర్, తదితరులు

సూర్యాపేట : పట్టణంలోని కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద 365రోజుల అల్పాహార వితరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఓరుగంటి సోమన్న జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృపాకర్ మాట్లాడుతూ.. ప్రజా రంజక పాలన అందిస్తున్న విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో ప్రజలు అండగా నిలవాలన్నారు. అనంతరం ప్రజా యుద్ధనౌక, ప్రజా గాయకుడు గద్దర్ మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాస్, సురక్ష క్లబ్ అధ్యక్షురాలు రమాదేవి, నామ వేణు, జూలకంటి నాగరాజు, వెంకన్న, చంద్రమౌళి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

చదువుకు పేదరికం అడ్డుకాదు



ఎస్ఐగా ఎంపికైన యుగేంధర్

మద్దిరాల : మండల పరిధిలోని మామిండ్లమడవ గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన పోతుగంటి యుగేంధర్ ఇటీవల విడుదలైన ఎస్ఐ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి సివిల్ ఎస్ఐగా ఎంపికై చదువుకు పేదరికం అడ్డుకాదని నిరూపించాడు. దీంతో యుగేంధర్ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

ఇంట్లో నగదు చోరీ

సూర్యాపేట రూరల్ : పట్టణ పరిధిలోని జనగాం క్రాస్‌రోడ్డులో గల జర్నలిస్టు కాలనీలో ఓ ఇంట్లో చోరీ జరిగిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీలో నవీన్‌రెడ్డి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి కోదాడ మండలంలోని ఎర్రవరం వెళ్లారు. ఇది గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి చోరీకి పాల్పడ్డారు. నవీన్‌రెడ్డి తిరిగి ఇంటి వచ్చిచూడగా తలుపు తీసి ఉండగా ఇంట్లో ఉన్న రూ.82వేల నగదు చోరీ జరిగినట్లు గుర్తించాడు. వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యా దు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న రూరల్ ఎస్ఐ సాయిరాం తెలిపారు.

'ప్రజావాణి'ని సద్వినియోగం చేసుకోవాలి

అర్వపల్లి : మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు కోరారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల స్థాయి సమస్యలను ఇక్కడే పరిష్కరించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీఓ సందీప్‌కుమార్, ఏఈఈలు హరిస్వరూప్, మహేష్, ఏఓ శశిధర్‌రెడ్డి, ఏపీఎం మల్లేష్, ఏపీఓ ఉపేందర్, ఉద్యానశాఖ అధికారిణి స్రవంతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ ప్రసాద్

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండలంలోని అనంతారం మోడల్‌స్కూల్‌లో సోమవారం సైబర్ నేరాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ వై.ప్రసాద్ మాట్లాడుతూ.. సెల్‌ఫోన్ వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు. మహిళల భద్రత, 100 డయల్, సైబర్‌నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ పాండునాయక్, ప్రిన్సిపాల్ బాలరాజు, హెడ్ కానిస్టేబుల్ ఎల్లారెడ్డి, కిరణ్మయి, మౌనిక, మల్లయ్య ఉన్నారు.

రెండో ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : పీహెచ్‌సీల్లో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 16సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిలో రెండవ ఏఎన్ఎంలు పనిచేస్తున్నారని, వారు కరోనా సమయంలో సుదీర్ఘమైన సేవలందించారని, బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తారని హామీ ఇచ్చి, ఇప్పటికీ రెండవ ఏఎన్ఎం రెగ్యులరైజ్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా వారి సమస్యలను పరిష్కరించి రెగ్యులరైజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ జి.రాజారామ్, రెండవ ఏఎన్ఎం జిల్లా నాయకులు లక్ష్మీబాయి, స్వప్న, సీపీఐ నాయకులు బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నాయకులు ప్రభాకర్, రెండవ ఏఎన్ఎంలు విజయ, శిరోమణి, రమాదేవి పాల్గొన్నారు.

సంకల్పించారు.. మొక్కలను సంరక్షించారు

- పాఠశాలల ప్రాంగణాల్లో నాటిన హరితహారం మొక్కలు
- నాటిన మొక్కలకు ప్రత్యేక సంరక్షణ
- నేడు ఆహ్లాదాన్ని పంచుతున్న వృక్షాలు



పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏపుగా పెరిగిన మొక్కలు



చీదెళ్ల జెడ్పీ పాఠశాలలో వృక్షాలుగా మారిన మొక్కలు

పెన్‌పహాడ్: ఆచరణలో చిత్తశుద్ధి ఉంటే ఏ కార్యక్రమమైనా విజయవంతం అవుతుందనేందుకు హరితహారం కార్యక్రమం ద్వారా ఆయా పాఠశాలల్లో నాటిన మొక్కలే నిదర్శనం. పచ్చదనాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న హరితహారం కార్యక్రమాన్ని ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వందశాతం విజయవంతం చేశారు. నాటిన వందలాది మొక్కలను సంరక్షించి మొక్కలు ఏపుగా పెరిగేలా చూడడంతో వృక్షాలుగా మారడంతో ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. పచ్చదనంతో కనువిందు చేయడంతో పాటు విద్యార్థులకు స్వచ్ఛమైన గాలిని అందిస్తున్నాయి.

ప్రత్యేక శ్రద్ధతో మొక్కల పెంపకం..

మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలతో పాటు, అనంతారం, చీదెళ్ల, గాజులమల్కాపురం, అన్నారం జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణాలే ప్రాంగణమే పచ్చదనానికి నిదర్శనంగా చెప్పవచ్చు. పచ్చదనాన్ని పెంపొందిచాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయా పాఠశాలల ఆవరణలలో ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థుతో హరితహారం మొక్కలు నాటారు. ప్రస్తుతం ఆయా పాఠశాలల్లో అవి వృక్షాలుగా మారి పచ్చదనంతో ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. ఆయా పాఠశాలల్లో మొక్కలను సంరక్షించడం కోసం ఉపాధ్యాయులు, విద్యార్థులు చిత్తశుద్ధితో పనిచేయడంతోనే అవి బతికి చెట్లుగా మారాయి. పాఠశాలల్లోని ఆవరణంలో టేకు, వేప, కానుగ, చెట్లను నాటి వాటి సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.

భవిష్యత్‌లో ఆదాయానికి వనరు..

ఆయా పాఠశాలల్లో నాటిన టేకు, వేప మొక్కలు ఏపుగా పెరిగి వృక్షాలుగా మారుతుండడంతో భవిష్యత్‌లో వాటి ద్వారా పాఠశాలల అభివృద్ధి కోసం ఆదాయం వచ్చే మార్గం ఏర్పడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం

పాఠశాలలో నాటిన హరితహారం మొక్కలు ఏపుగా పెరిగి ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. పాఠశాలల్లో పచ్చదనం కనువిందు చేయడంతో వాటి ద్వారా స్వచ్ఛమైన గాలి లభిస్తుంది.

– భూక్య వరుణ్, 8వ తరగతి

మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు



హరితహారం మొక్కలను సంరక్షించడం కోసం ఆయా పాఠశాలల్లో ప్రత్యేక ప్రణాళికలు అమలు పర్చడంతో మొక్కలు విరివిగా పెరిగాయి. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సమష్టిగా వాటి సంరక్షణ కోసం చర్యలు చేపట్టడంతో పాటు చెట్లు పెరగడం కోసం అవసరమైనప్పుడు నీటిని అందించారు. చెట్ల పెరగడంతో పాఠశాలలు పచ్చదనాన్ని పరుచుకున్నాయి.

– నకిరేకంటి రవి, ఎంఈఓ

కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం

- మంత్రి జగదీశ్‌రెడ్డి



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట : వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించబోతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని రామారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో పట్టణంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడారు. అతి తక్కువ కాలంలో అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించిన బీఆర్ఎస్ ప్రభుత్వం తిరుగులేని శక్తిగా ఆవిర్భవించిందన్నారు. మరో 20ఏళ్లు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉండేది బీఆర్ఎస్ పార్టీయేనని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో ట్రాక్టర్స్ యూనియన్ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పల్స సైదులుగౌడ్, గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు పోలోజు మధుసూదనాచారి, మల్లేష్, మహేష్, కేసాని శ్రీను, నాగరాజు, రాములు, మధుసూదన్, ఉపేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

మద్దిరాల : మండల పరిధిలోని చిన్ననెమిలా ఆవాసం గుట్టకాడితండాను ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీగా ప్రకటించడం హర్షణీయమని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నూతన గ్రామ పంచాయతీగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శిరంశెట్టి వెంకన్న, జిలకర్ర చంద్రమౌళి, మండల ప్రచార కార్యకర్త రావుల వెంకన్న, బీఆర్ఎస్ కార్యదర్శి రావుల సైదులు, వెంకన్న పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

సూర్యాపేటటౌన్ : ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 12న జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని యూఎస్పీసీ రాష్ట్ర నాయకులు సీహెచ్.రాములు, పి.ముత్తయ్య, రేపాక లింగయ్య పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో ధర్నాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సోమయ్య, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, సుభాని, ఆనంద్‌భాస్కర్, పాపిరెడ్డి, పూలన్, సిద్దిక్‌పాష, శ్రీను, వీరన్న, వెంకటేశ్వర్లు, సీనయ్య, యాకన్న, సింహాద్రి పాల్గొన్నారు.

అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కుమారి

చివ్వెంల(సూర్యాపేట) : మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ ధరావత్ కుమారి బాబు అన్నారు. సోమవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు గ్రామాల్లోని సమస్యలను ప్రస్తావించారు. సమావేశంలో పలు సమస్యలపై సభ్యులు అధికారులను నిలదీశారు. మండల పరిధిలోని ఎర్ర సూర్యాతండాలో విద్యుత్ సమస్యలు ఉన్నాయని గ్రామ సర్పంచ్ రాజు సభ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఏఈ మల్లయ్య సమస్యను పరిష్కారిస్తామన్నారు. అదే విధంగా ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రస్తావించారు. గ్రామాల్లో బీసీ రుణాలు అనర్హులకు ఇస్తున్నారని వట్టిఖమ్మంపహాడ్ ఎంపీటీసీ, గుంపుల సర్పంచ్ సభలో ఆందోళన వ్యక్తం చేశారు.

పంచాయతీ కార్మికుల ఆందోళన..

తమను పర్మినెంట్ చేయాలని నెల రోజులుగా సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు సర్వసభ్య సమావేశం జరుగుతున్న హాల్ ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ ఎంపీపీకి వినతిపత్రం అందజేశారు.

వృద్ధురాలు వినతి..

మండలంలోని గుంపుల గ్రామానికి చెందిన వృద్ధురాలు తనకు పింఛన్ రావడం లేదని ఎంపీపీకి ఫిర్యాదు చేసింది. సమస్యను పరిష్కరించాలని ఆమె అధికారులకు సూచించారు. సమావేశంలో తహసీల్దార్ రంగారావు, సీడీపీఓ శ్రీవాణి, మండల వ్యవసాయ అధికారి ఆశాకుమారి, మండల వైద్యాధికారి భవానీ, పశు వైద్యాధికారి సంతోష్, ఏఈలు, కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గద్దర్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



భానుపురి (సూర్యాపేట) : గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రమేష్‌రెడ్డి తదితరులు



దురాజ్‌పల్లి : గద్దర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజా పంథా పార్టీ నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గద్దర్ తన ఆట, పాట, మాటతో తెలంగాణ ప్రజల్లో ఉత్తేజాన్ని నింపుతూ దొరల పెత్తనాలకు, దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిస్తూ ఉద్యమాలలో ముందున్నారని అన్నారు. ఆయన మరణం నేటి ఉద్యమాలకు తీరనిలోటని అన్నారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, రామన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రాంజీ, వీరబాబు, పద్మ, సైదులు, మహేష్, రాజుపాల్గొన్నారు.

భానుపురి (సూర్యాపేట) : తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో గద్దర్ పాత్ర మరువలేనిదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. గద్దర్ అకాల మృతి పట్ల పట్టణంలోని తన నివాసంలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తన పాటలతో ప్రజల్లో ఉద్యమస్ఫూర్తి చైతన్య జ్వాలలు రగిలించారని తెలిపారు. అనంతరం సూర్యాపేట మండలంలోని బాలెంల కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహానికి తన సోదరుడు పటేల్ శ్రీధర్‌రెడ్డి సహకారంతో రూ.50వేలను అందించారు. కార్యక్రమంలో ఎండీ షఫీఉల్లా, నామ ప్రవీణ్, గోదల రంగారెడ్డి, స్వామినాయుడు పాల్గొన్నారు.

చివ్వెంల(సూర్యాపేట) : ప్రజా యుద్ధనౌక, ప్రజా గాయకుడు గద్దర్ మృతి చెందడం పట్ల సోమవారం మండల కేంద్రంలో సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షుడు గొండ్రాల అశోక్, ప్రధాన కార్యదర్శి పోలేబోయిన నర్సయ్యయాదవ్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని వినతి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : పాఠశాలలో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న సూర్యాపేట జిల్లా మోతె మండలం ఉర్లుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, అక్కడ పనిచేసే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని బీసీఎస్ఎఫ్ నాయకులు సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాలకు మార్గనిర్దేశం చేయాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థుల ముందే రాసలీలలు కొనసాగించారని, వీరిపై గతంలో ఫిర్యాదు చేయగా తాత్కలింగా డిప్యూటేషన్ ఇచ్చి, ఈ విద్యా సంవత్సరంలో అదే పాఠశాలకు కేటాయించడంతో మళ్లీ అదే తంతూ కొనసాగుతుందన్నారు. దీంతో గ్రామస్తులందరూ వీరి ప్రవర్తనపై విసుగుచెంది ఆర్జేడీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా, విచారణకు ఆదేశించారని, విచారణ బృందం వస్తారన్న సమాచారంతో సదరు ఉపాధ్యాయులు విద్యార్థులను వేధించడం మొదలు పెట్టారని, నిజం చెబితే మీపై, మీ తల్లితండ్రులపై కేసులు పెడతామని హెచ్చరిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైన అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీసీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వావిళ్ల రమేష్‌గౌడ్, నవిల ఉపేందర్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నిద్ర సంపత్‌నాయుడు, బాలునాయక్, సూరగని రాంబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భూములకు పట్టాలు ఇవ్వాలని నిరసన



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న బాధితులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : 65ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన భూములకు పట్టాలు ఇవ్వాలని మద్దిరాల మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన బాధిత రైతులు సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం వారు అదనపు కలెక్టర్ ప్రియాంకకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడారు. నూతనకల్, మద్దిరాల మండలాల పరిధిలో సుమారు 8వందల మంది 1,942 ఎకరాల భూములను 65 ఏళ్ల క్రితం కొనుగోలు చేశారని, ఈ భూములపై కొందరు రైతులు కోర్టును ఆశ్రయించగా కోర్టు ఆర్డీఓ పరిశీలనకు ఆదేశించిందని వారు తెలిపారు. కాని అధికారులు నామ మాత్రపు విచారణ చేస్తూ కొందరికి మాత్రమే పట్టాలు చేశారని, ఇంకా వందలాది మంది రైతులకు పట్టాలు కాలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు విచారణ చేసి న్యాయం చేయాలని బాధిత రైతులు కోరారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మురుగుండ్ల లక్ష్మయ్య, సీపీఐ నాయకులు బూర వెంకటేశ్వర్లు, రాజారాం, రైతులు కాసం రాజయ్య, మురుగుండ్ల శ్రీనివాస్, రాజేష్, దస్రు, పార్వతమ్మ, సత్తయ్య, కమలమ్మ, నాగులు పాల్గొన్నారు.

కేసీఆర్ నిర్ణయంతో కార్మికుల జీవితాల్లో వెలుగులు

భానుపురి (సూర్యాపేట) : ప్రభుత్వంలో ఆర్టీసీ సంస్థను విలీనం చేస్తూ సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయంతో ఆర్టీసీ కార్మికుల కుటుంబాల్లో వెలుగులు వచ్చాయని సూర్యాపేట డిపో మేనేజర్ సురేందర్, తెలంగాణ మజ్దూర్ యూనియన్ హైదరాబాద్ జోనల్ జాయింట్ సెక్రటరీ సుంకరి శ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణంలోని డిపో ఎదుట సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో టీఎంయూ సీనియర్ నాయకులు బెల్లి నరసయ్య, డివిజన్ చైర్మన్ బొజ్జ సైదులు, సెక్రెటరీ చెరుకు వెంకటయ్య, డిపో ప్రెసిడెంట్ ఎండీ గాని, కార్యదర్శి ఎం.లచ్చయ్య, సహాయ కార్యదర్శి మాచర్ల భాస్కర్, డి.భాను, మహమ్మద్ జానీపాషా, మహిళా కార్యదర్శి ఎన్.సావిత్రి, సహాయ కార్యదర్శులు డి.ఎల్లమ్మ, మాధవి పాల్గొన్నారు.

తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరం



ఆత్మకూర్ (ఎస్) : ర్యాలీలో పాల్గొన్న సిబ్బంది

తుంగతుర్తి : తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని సీడీపీఓ సాయిగీత అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ప్రమీల, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్‌లో సోమవారం తల్లిపాల వారోత్సవాల ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ యల్లాచారి, ఎంపీటీసీ మల్లయ్య, అంగన్‌వాడీ సీడీపీఓ శ్రీవాణి, సూపర్‌వైజర్ సునంద, గ్రామ కార్యదర్శి సునీత, అంగన్‌వాటీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పనిదినాలు పెంచాలి

తుంగతుర్తి : ఉపాధిహామీ కూలీలకు 100రోజుల పనిదినాలను 200రోజులకు పెంచాలని చైతన్య మండల సమాఖ్య అధ్యక్షుడు అన్నెపర్తి నర్సన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ భీమ్‌సింగ్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో చైతన్య మండల సమాఖ్య సభ్యులు వెంకన్న, భాగ్యమ్మ, సైదులు, ధనమ్మ, మధు, అరుణ, వరుణ్, సంజు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



తిరుమలగిరి : చేనేత దినోత్సవంలో పాల్గొన్న పద్మశాలీలు

భానుపురి (సూర్యాపేట) : చేనేత కార్మికులకు రూ.5లక్షల చేనేత బంధును ప్రకటించి ప్రభుత్వం ఆదుకోవాలని సూర్యాపేట చేనేత సహకార సంఘం అధ్యక్షుడు కడారి భిక్షం అన్నారు. సోమవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సంఘం కార్యాలయంలో చేనేత జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి చిలువేలు నర్సింహరావు, కోశాధికారి బాల్నె మల్లయ్య, డైరెక్టర్ సిదిరాల నారాయణ, పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు అప్పం శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు కుసుకుంట్ల శారద, కౌన్సిలర్ గండూరి రాధిక రమేష్, యువజన సంఘం అధ్యక్షులు మిట్టకోల యుగంధర్, దూలం నాగేష్ పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : పట్టణంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని సోమవారం చేనేత కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత సంఘం సమన్వయకర్త వంగరి బ్రహ్మం మాట్లాడారు. చేనేత కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో కొత్తగట్టు మల్లయ్య, పద్మశాలి సంఘం నాయకులు మహేశ్వరం జయచందర్, సోమనారాయణ, రామ్మూర్తి, గంజి ప్రవీణ్, వెంకన్న, మల్లయ్య, సోమయ్య, శేఖర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


శిశువు మృతిపై విచారణ



ఆసుపత్రిలో విచారణ చేస్తున్న వైద్యాధికారులు

తుంగతుర్తి : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటీవల మండల కేంద్రానికి చెందిన శ్రీలత అనే మహిళ ప్రసవ సమయంలో శిశువు మృతి చెందింది. ఈ సంఘటనపై జిల్లా వైద్యశాఖ అధికారులు సోమవారం విచారణ చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హుజూర్‌నగర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ వనజ విచారణ అధికారులుగా తుంగతుర్తి పీహెచ్‌సీకి వచ్చారు. విచారణలో మృతి చెందిన శిశువు తండ్రితో పాటు బంధువులు తమ బాధను అధికారులకు వెల్లడించారు. విచారణ అధికారులు డాక్టర్ లేకుండానే ఎలా డెలివరీ చేస్తారని స్టాఫ్ నర్స్‌ను ప్రశ్నించారు. ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు విచారణ అధికారులను కోరారు. ఈ విషయమై నివేధికను ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం కృషి



అక్షరాభ్యాసం చేయిస్తున్న జెడ్పీటీసీ అనిత

పెన్‌పహాడ్ : అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అనంతారం అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులతో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మామిడి రేవతిపరందాములు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వెంకటమ్మ, అంగన్‌వాడీ టీచర్లు వసంత, జానీభేగం, మంగమ్మ, దుర్గమ్మ,శైలజ, రేణుక, వార్డు మెంబర్ నాగార్జున, భేగం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే పోటీలో ఉంటా

అర్వపల్లి : కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే తుంగతుర్తి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటానని ఆ పార్టీ జిల్లా నాయకుడు బాషపంగు భాస్కర్ తెలిపారు. సోమవారం తన కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి దేవాలయం, ఖాజానసీరోద్దీన్ బాబా దర్గాలను సందర్శించి పూజలు చేశారు. ఆయన వెంట సూర్యాపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తండు శ్రీనివాస్‌యాదవ్, భాస్కర్ సతీమణి రాణి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

తిరుమలగిరి (తుంగతుర్తి) : కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ నాయకుడు బాషపంగు భాస్కర్ అన్నారు. సోమవారం ఆయన జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో శాలిగౌరారం, అడ్డగూడూర్ మండలాల పార్టీల అధ్యక్షులు సుధాకర్, లింగయ్య, పత్తెపురం విజయ్, పరమేష్, సజ్జన్ పాల్గొన్నారు.

విషపు నీరు తాగి నాలుగు మేకలు మృతి

నూతనకల్ : విషపు నీరు తాగి నాలుగు మేకలు మృతి చెందాయి. ఈ ఘటన మండల పరిధిలోని చిలపకుంట్లలో సోమవారం చోటు చేసుకుంది. బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జటంగి వెంకన్న, పంతం రాములు తమ మేకలను మేత కోసం పొలాలకు తొలుకెళ్లగా అవి మేత మేస్తున్న క్రమంలో పంటలకు పురుగు మందు పిచికారీ చేసిన కుండలో ఉన్న నీటిని మేకలు తాగడంతో వెంకన్నకు చెందిన రెండు, రాములుకు చెందిన రెండు మేకలు మృతి చెందాయి.

మృతుడి కుటుంబానికి పరామర్శ

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన యాదవ సంఘం నాయకులు పేర్ల దేవలింగం (52) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. దీంతో మృతదేహాన్ని డీసీఎంఎస్ జిల్లా చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సభను విజయవంతం చేయాలి

అర్వపల్లి : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఈనెల చివరి వారంలో హైదరాబాద్‌లో నిర్వహించే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లగుండ్ల సోమయ్య కోరారు. సోమవారం మండలంలోని పర్సాయపల్లిలో జరిగిన మాదిగ ఉద్యోగులు, ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు పంది యాదగిరి, పంది నర్సయ్య, మిడతపల్లి ముత్తయ్య, మాజీ ఎంపీపీ పంది ఎర్రనర్సయ్య, యల్లయ్య, చిన్నచంద్రు పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

అర్వపల్లి : చదువుల్లో వెనకబడిన విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను మెరుగుపర్చడం కోసం ప్రభుత్వం ఇస్తున్న శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ బి. బాలునాయక్ కోరారు. అర్వపల్లిలోని జెడ్పీహెచ్ఎస్‌లో రెండు మండలాల ఉపాధ్యాయులకు సోమవారం మూడో విడతగా ఇంగ్లీష్ సబ్జెక్టుపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారులు జిల్లా ప్రసాద్, వి.ప్రభాకర్, కె.తబిత, డి.చాంప్లా, నారాయణ, వెంకన్న, ఆర్పీలు వై.శ్రీధర్‌రెడ్డి, వైవీ రావు పాల్గొన్నారు.

సభ్యత్వ పునరుద్ధరణ నైతిక విజయం

నూతనకల్ : ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని పునరుద్ధరించడం కాంగ్రెస్ పార్టీ నైతిక విజయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

రెండో విడత గొర్రెల యూనిట్ల గ్రౌండింగ్

అర్వపల్లి : కొంతకాలంగా ఎదురు చూస్తున్న రెండో విడత గొర్రెల పంపిణీకి అధికారులు సోమవారం గ్రౌండింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. జాజిరెడ్డిగూడెం మండలంలోని కాసర్లపహాడ్‌కు 14, జాజిరెడ్డిగూడెం ఉమ్మడి పంచాయతీకి 34 యూనిట్లు మంజూరు కాగా లబ్ధిదారులను ఏపీలోని అనంతపురం జిల్లాకు పశుసంవర్ధక శాఖ అధికారులు తీసుకెళ్లి గొర్రెలను కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందజేశారు. స్వగ్రామాలకు తీసుకొచ్చిన గొర్రెలకు మండల పశువైద్యాధికారి అర్జున్ ట్యాగులు వేశారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

పెన్‌పహాడ్ : మండల కేంద్రానికి చెందిన సీనియర్ విశ్రాంత ఉపాధ్యాయుడు మీనారావు ఇటీవల మృతి చెందాడు. దీంతో అతడి కుటుంబాన్ని సోమవారం కోదాడ మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన వెంట జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత కట్కూరి చంద్రారెడ్డి, లక్ష్మీకాంతరావు, నారాయణ, అంజిరెడ్డి, సత్యనారాయణరెడ్డి ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

నూతనకల్ : మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన కుసుకుంట్ల లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో సర్పంచ్ చూడి లింగారెడ్డి 50కేజీల బియ్యం, బీఆర్ఎస్ రైతు విభాగం మండల అధ్యక్షుడు పన్నాల సైదిరెడ్డి రూ.5వేల నగదు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తాడూరి సైదులు 25కేజీల బియ్యాన్ని అందజేశారు.

లేగ దూడల పంపిణీ

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండలంలోని వెలిశాల గ్రామంలో పది మంది రైతులకు శ్రీ పోతన గోశాల ఆధ్వర్యంలో సోమవారంఉచితంగా 10లేగ దూడలను పంపిణీ చేశారు. గోశాల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ.. గోసంపదను పెంచాలని కోరారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ రవీందర్, వార్డు సభ్యులు రమేష్, భాస్కర్, గోశాల నిర్వాహకులు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథం మృతికి సంతాపం

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు కటికం రఘునాథం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. దీంతో సోమవారం మృతదేహానికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జల వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పోకల రాములు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట చెన్ను రమణారెడ్డి, మీర్‌అక్బర్, సుందర్, జానీబాబు, శ్రీనివాస్, రాంప్రసాద్ పాల్గొన్నారు.